క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలలకు దాతల సాయం అవసరం

పెడన: రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సాయం కూడా అవసరమని మండల వ్యవసాయ శాఖాధికారి జీవీ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక 12వ వార్డులోని మండల పరిషత్ పాఠశాల (బంగ్లా స్కూల్)లో మరుగుదొడ్ల మరమ్మతు పనులు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో రూ.79 వేలతో చేయించారు. వీటిని మంగళవారం ఏఓ ప్రారంభించి మాట్లాడారు. హెచ్ఎం జి. భాగ్యలక్ష్మీ, కోరమండల్ సంస్థ ప్రతినిధులు షణ్ముఖరావు, భానుప్రకాష్, రాము, శంకర్‌రెడ్డి, రాజబాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నలుగురు జూదరుల అరెస్ట్

ఘంటసాల(అవనిగడ్డ): ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడాలి మార్కెట్ యార్డు డొంకరోడ్డు పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేశామని ఎస్ఐ కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. వీరి నుంచి రూ.1,050 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

నేటి నుంచి గంగాభవానీ ప్రధాన గుడి జాతర



కోడూరు: కోడూరు గంగా భవానీ అమ్మవారు ప్రధాన జాతరకు ముస్తాబయ్యారు. బుధ, గురువారాల్లో అమ్మవారి ప్రధాన గుడిజాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలతో జాతరను ప్రారంభిస్తామని ఆలయ ధర్మకర్త కోట యుగంధరరావు మంగళవారం తెలిపారు. రైతులు తమ పశువులను ఆలయం చుట్టూ తిప్పి మొక్కులు తీర్చుకొనేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామన్నారు. పశువుల జాతర అనంతరం పోతురాజు సంబరం ఉంటుందని చెప్పారు. గురువారం ఉదయం అమ్మవారికి మహిళలచే నైవేద్యాల సమర్పణ, ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. రాత్రికి ప్రధాన గుడిజాతర ఉంటుందని, భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని వివరించారు.

దీపకాంతులతో ఆలయానికి నూతన శోభ

జాతరను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు ఏటూ చూసినా విద్యుత్ దేవతా మూర్తుల చిత్రపటాలే దర్శనమిస్తున్నాయి. అమ్మవారి భారీ విద్యుత్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. అవనిగడ్డ డీఎస్పీ మహబూబ్ బాషా నేతృత్వంలో ఇద్దరు సీఐలు, ఆరుగురు ఎస్ఐలు, 250 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అమ్మవారి గ్రామోత్సవం ప్రారంభం కాగా, ప్రస్తుతం నరసింహపురం గ్రామంలో గ్రామోత్సవం కొనసాగుతుంది.

విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

మోపిదేవి: విద్యార్థుల ఆరోగ్యానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, దీనిలో భాగంగా గోరుముద్ద పథకంలో విద్యార్థులకు మెరుగైన పోషకాహారం అందించేందుకు రాగిజావ అందిస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మోపిదేవి జెడ్పీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాగిజావను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఖర్చుకు వెనుకాడకుండా మరో రూ. 86 కోట్లతో విద్యార్థులకు రాగిజావను అందిస్తున్నారని చెప్పారు. రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ఎంఈఓ కె. రాజ్‌కుమార్, సర్పంచ్‌లు నందిగం మేరీరాణి, గరికిపాటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కారుమూరి శివనాగరాజు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ విస్సంశెట్టి రాజ్యలక్ష్మి, కేసగాని రాంబాబు, పాఠశాల హెచ్ఎం జయంతి పాల్గొన్నారు. జిల్లాలో ఈఎంపీడీలో ద్వితీయ స్థానంలో నిలిచిన జెడ్పీ పాఠశాలకు ప్రశంసాపత్రాన్ని ఎమ్మెల్యే సింహాద్రి, కడవకొల్లు చేతుల మీదగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందచేశారు.

- మచిలీపట్నంటౌన్: నగరంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాగిజావను అందజేశారు. వారు మాట్లాడుతూ రాగిజావ వారంలో మూడు రోజులు విద్యార్థులకు అందజేస్తారని చెప్పారు. పోషక విలువలు ఎక్కువగా ఉన్న రాగిజావ పంపిణీపై విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.
- కృత్తివెన్ను: మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నాయకులు, అధికారులు విద్యార్థులకు రాగి జావ అందజేశారు. నాయకులు మాట్లాడుతూ బాల్య దశ నుంచే పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యవంతులైన పౌరులను దేశానికి అందించవచ్చన్నారు. జగనన్న ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.



అవనిగడ్డలో విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

మెరుగైన విద్యకోసం చర్యలు

అవనిగడ్డ: మెరుగైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారని చెప్పారు. ఇంగ్లిష్ విద్యను పేదలకు అందేలా ఆధునిక సాంకేతిక విద్యను అందిస్తున్నారన్నారు. ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంఈఓ ఎస్. శివశంకరరావు, హెచ్ఎం అవనిగడ్డ వెంకటేశ్వరరావు, మండల కో–ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్‌బాషా పాల్గొన్నారు.

- కోడూరు: కోడూరులోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు రాగిజావ అందజేశారు. స్వతంత్రపురం జెడ్పీ పాఠశాలలో జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారిలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్‌పర్సన్ పరిశె మాధవరావు, ఎంఈఓ టీవీఎం రామదాసు, పీఎంసీ కమిటీ చైర్మన్ గల్లా శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.
- గూడూరు: గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబులు విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం డి.పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ సీహెచ్ సత్యసాయిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు గోరిపర్తి రవికుమార్, తలుపుల వెంకట కృష్ణారావు, పర్లం పెదబాబు, లింగం విజయ్ కుమార్, కొల్లు వాసు, బత్తిన త్రినాథ్ పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మంగళవారం రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, పేరెంట్స్ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.
- చల్లపల్లి: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ రాజులపాటి కల్యాణి ప్రారంభించారు. హెచ్ఆర్‌సీఓఐ రాష్ట్ర చైర్మన్ రాజులపాటి శివప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ సయ్యద్ జహీర్, హెచ్ఎం పద్మనాభరావు పాల్గొన్నారు. మంగళాపురం జెడ్పీ హైస్కూల్‌లో వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు,స్థానిక ఎంపీపీ, ఎంపీయూపీ స్కూళ్లలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి విద్యార్థులకు రాగిజావ అందజేశారు.

జగనన్న రుణం తీర్చుకుంటాం

గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజలు

మచిలీపట్నంటౌన్: సంక్షేమ పథకాలతో తమను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి దీవించి రుణం తీర్చుకుంటామని 50వ డివిజన్‌కు చెందిన పలువురు మహిళలు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం 50 డివిజన్‌లో జరిగింది. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) గడప గడపకు వెళ్లి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక మహిళలు మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ పథకాల లబ్ధిని తమకు అందజేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పేర్ని కిట్టు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి మరీదు నాగరాజు, కో–ఆప్షన్ సభ్యులు బేతపూడి రవి, మాజీ కౌన్సిలర్ చిటికిన నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ధనికొండ శ్రీనివాసరావు, బడే భానుతేజ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానంలో జనరేటర్ ప్రారంభం

మోపిదేవి: స్థానిక వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవదాయశాఖ నిధులు రూ. 6.63 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ విద్యుత్ జనరేటర్‌ను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు మంగళవారం ప్రారంభించారు. ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు, ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే సింహాద్రి, కడవకొల్లు స్వామివారికి పూజలు నిర్వహించారు.

ప్రకటన

[illegible]

షెడ్యూల్: కృష్ణాజిల్లా, బందరు [illegible] ... సెం. 50 ... 285 ... 8641/2018 ... తూర్పు: ... 53.0 ... దక్షిణం: ... 30.0 ... 62.0 ... 60.0 [illegible]

ఓటీఎస్‌తో పేదలకు మరింత నిశ్చింత

పెడన: జగనన్న సంపూర్ణ గృహ హక్కు శాశ్వత హక్కు పత్రం పథకం (వన్ టైం సెటిల్‌మెంట్) ఓటీఎస్ ద్వారా పేదలకు మరింత నిశ్చింత కలుగుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. మంగళవారం సాయంత్రం రాజీవనగర్ కాలనీకి చెందిన 60 మందికిపైగా ఓటీఎస్ పత్రాలను మంత్రి అందజేసి మాట్లాడారు. వన్ టైం సెటిల్‌మెంట్ కింద నగదు చెల్లించిన వారికి ప్రభుత్వం శాశ్వత భూ హక్కు పత్రాలను అందజేస్తోందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బళ్ల జ్యోత్స్నరాణి, వైస్ చైర్మన్లు బైలపాటి జ్యోతి, ఎండీ ఖాజా, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కటకం ప్రసాద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తహసీల్దార్ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉగాది శుభాకాంక్షలు

రాష్ట్రంలోని ప్రజలకు, పెడన నియోజకవర్గంలోని అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు మంత్రి జోగి రమేష్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరం ఉగాదిలో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు.



ఓటీఎస్ పత్రం అందజేస్తున్న మంత్రి జోగి రమేష్

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

మోపిదేవి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కనీస వేతనం రూ. 20 వేలకు పెంచారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మోపిదేవి వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థాన కేశఖండన శాలలో పనిచేసే నాయీ బ్రాహ్మణులు ఆలయం ఎదుట సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ కనీస వేతనం అడిగిన నాయీ బ్రాహ్మణులను నాడు చంద్రబాబు తోకలు కత్తిరిస్తానంటూ అవహేళన చేశాడని విమర్శించారు. ప్రతి క్షణం సీఎం జగనన్న పేదలకు మేలు చేయాలనే ఆలోచనతో పరిపాలన సాగిస్తున్నారని వివరించారు. కృష్ణా జిల్లా నాయీ బ్రాహ్మణుల సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మర్కాపురం కనకారావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు జీవితాంతం సీఎం జగన్‌కు రుణపడి ఉంటారన్నారు. రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, సర్పంచ్ నందిగం మేరీరాణి, ఎంపీటీసీ సభ్యుడు కారుమూరి శివనాగరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పథకాలు అందజేత

నాగాయలంక(అవనిగడ్డ): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందరికీ అందుతున్నాయని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. నాగాయలంక రెండో సచివాలయం పరిధిలో మంగళవారం ఎమ్మెల్యే సింహాద్రి, యువ నాయకుడు సింహాద్రి వికాస్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా రాజకీయాలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. 2024 ఎన్నికల్లో మరోసారి జగనన్నను గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తాయని చెప్పారు. యువ నాయకుడు సింహాద్రి వికాస్ మాట్లాడారు. జెడ్పీటీసీ మోకా బుచ్చిబాబు, మండల కన్వీనర్ భోగాది శేషగిరిరావు, ఏపీ అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్నారి, నాయకులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సింహాద్రి

ఎమ్మెల్యే సింహాద్రిని కలిసిన జయరాజు

వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు పాలిమెట్ల జయరాజు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో క్రిస్టియన్ మైనారిటీ విభాగానికి కమిటీలను ఏర్పాటు చేయనున్నామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జయరాజు, ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావును ఎమ్మెల్యే సింహాద్రి, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్ ఘనంగా సత్కరించారు.

అనురాధ, లక్ష్మీదేవికి సన్మానం

పెడన: పెడనలోని భట్ల జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాగిజావా పంపిణీ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనకు ఎంపికైన ప్రాజెక్టు 'స్మార్ట్ సొల్యూషన్ ఫర్ ఏకో పొల్యూషన్' ఉపాధ్యాయిని రాలు లక్ష్మీదేవి, విద్యార్థులు మణికంఠ, వినయ్‌కుమార్‌ను, అథ్లెటిక్స్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన పాఠశాల పూర్వ విద్యార్థిని భండారు అనురాధ సన్మానించి మెమెంటోలు అదజేశారు.

పోషణ్ పక్వాడా ప్రారంభం

అవనిగడ్డ: సీతాయిలంక అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ శేషుకుమారి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈనెల 20వ తేదీ నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తామని చెప్పారు. సూపర్‌వైజర్ రత్నమాల, అంగన్‌వాడీ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఆసరాను సద్వినియోగం చేసుకోండి

మచిలీపట్నంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25వ తేదీన అమలు చేయనున్న ఆసరా పథకాన్ని డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి అన్నారు. 46వ డివిజన్‌లో మంగళవారం ఆసరా పథకానికి ఎంపికైన డ్వాక్రా సంఘాల మహిళలతో మెప్మా అధికారులు సమావేశం నిర్వహించారు. మెప్మా సీఎంఎం బసవేశ్వరరావు, వైఎస్సార్ సీపీ డివిజన్ కన్వీనర్లు సత్తెనపల్లి శ్రీనివాసరావు, తుమ్మలచెరువు మురళీకృష్ణ, సుధాకర్, వెల్ఫేర్ సెక్రటరీ శ్రీనివాస్, ఆర్పీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

చిలకలపూడి(మచిలీపట్నం): కేసుల విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల శివరామకృష్ణప్రసాద్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ హాల్ వద్ద మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యుడు భగవాన్ తన కుమార్తె విషయంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కేసు నమోదు చేయాలని అడిగితే పట్టించుకోలేదని, న్యాయవాది ఇచ్చిన రిపోర్టును తీసుకోకుండా తిరిగి న్యాయవాదిపై అబద్ధపు కేసు నమోదు చేయడం దారుణమన్నారు. ఉద్దేశపూర్వకంగా పోలీసులు ఈ విధంగా వ్యవహరించడంపై భవానీపురం సీఐ ఉమర్, ఏఎస్ఐలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చీలి మునలయ్య, న్యాయవాదులు మాదివాడ నరసింహారావు, తిరుమాని సత్యనారాయణ, ఆకునూరి నాగేంద్రరావు, సర్వా లలితకుమారి, పద్మావతి, రమాదేవి పాల్గొన్నారు.

పంటల పరిశీలన

కోసూరువారిపాలెం(మోపిదేవి): అకాల వర్షంతో వరి, మినుము పంటతో పాటు వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయని, బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ కోరారు. కోసూరువారిపాలెంలో దెబ్బతిన్న టమాటా, మినుము పంటను మంగళవారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

కృత్తివెన్ను: నీలిపూడికి చెందిన సానా కృష్ణమూర్తి రెండేళ్ల కిందట మృతిచెందాడు. పోస్టల్ జీవిత బీమా రూ.2,19.200 విలువగల చెక్కును మృతిడి భార్య కుమారికి మంగళవారం గుడివాడ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి అందజేశారు. నీలిపూడి పోస్టుమాస్టర్ పుప్పాల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

తేరుకుంటున్న మినుము రైతులు

కృత్తివెన్ను: నాలుగు రోజులుగా ఆకాశం మేఘావృతమై వర్షాలు కురవడంతో చేతికి అందివచ్చిన మినుము పంట నీటి పాలైందని రైతులు ఆవేదన చెందారు. వర్షాలకు చాలా మంది రైతుల మినుము పంట చేలల్లోనే తడిసి ముద్దయింది. మంగళవారం ఎండ కాయడంతో రైతులు తాము భద్రపరుచుకున్న మినుము పంటను ఆరబెట్టుకున్నారు. ఇప్పటితో వర్షాలు పోతే ఎంతో కొంత తాము పండించిన పంట చేతికివస్తుందన్న ఆశాభావం రైతుల్లో వ్యక్తమవుతోంది. కృత్తివెన్ను మండలంలో ఈ క్రాప్ నమోదు ప్రకారం 1,700 ఎకరాల్లో మినుమును రైతులు సాగుచేసినట్లు ఏఓ జెన్నీ తెలిపారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య

మచిలీపట్నంటౌన్: నగరంలోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, గాలి, పరిసరాల పరిశుభ్రతను అందించాల్సిన బాధ్యత నగర పాలక సంస్థపై ఉందని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో మంగళవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా వార్డు సచివాలయ కార్యదర్శులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. పేదలు ఉచిత న్యాయం కోసం న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే వారికి న్యాయ సేవలు అందించేందుకు తమ సంస్థ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని వివరించారు. కమిషనర్ చంద్రయ్య మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎంహెచ్ఓ యార్లగడ్డ బాలసుబ్రహ్మణ్యం, ఎంఈ శ్రీకాంత్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చీలి మునలయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి రామకృష్ణయ్య

అపరిచితులను నమ్మవద్దు

పెడన: అపరిచితులను, స్మార్ట్ ఫోన్లకు వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దని పెడన సీఐ ఎస్. ప్రసన్న వీరయ్య గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో రాజీవ్ నగర్ కాలనీ వాసులకు అపరిచితులు, స్మార్ట్‌ఫోన్లకు తెలియని ఫోన్‌నెంబర్ల ద్వారా వచ్చే మెసేజ్‌ల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ వీటిపై ప్రజలకు పలు సూచనలు చేశారు. పెడన ఎస్ఐ వి. రవిచంద్రకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు

అవనిగడ్డ: అవనిగడ్డ నుంచి అరుణాచలం గిరి ప్రదర్శనకు ఏప్రిల్ 4న ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాటుచేశామని స్థానిక డిపో మేనేజర్ కె. హనుమంతరావు తెలిపారు. 4వ తేదీ రాత్రి 7 గంటలకు అవనిగడ్డ నుంచి సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ బయలు దేరి 5వ తేదీన శ్రీకాళహస్తి దర్శనం అనంతరం కాణిపాకం విఘ్నేశ్వరస్వామి దర్శనం చేసుకుంటుందన్నారు. అదే రోజు రాత్రి బయలు దేరి 6వ తేదీ అరుణాచలం చేరుకుని గిరి ప్రదక్షిణ దర్శనం చేసుకుంటుందన్నారు. అదే రోజు అక్కడి నుంచి బయలు దేరి 7వ తేదీన అవనిగడ్డకు చేరుకుంటుందని చెప్పారు. టిక్కెట్ ధర రూ.3 వేలని, రిజర్వేషన్ చేసుకోవచ్చని వివరించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

పెడన: నందమూరులోని శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన వైద్యులు, సమాజ సేవకులు డాక్టర్ సూర్యప్రకాష్, డాక్టర్ ఎస్‌వీ కామేశ్వరి చేతుల మీదుగా వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ కుమార్‌బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబా, ప్రిన్సిపాల్ డాక్టర్ బీఆర్ఎస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.